# ఛానెల్

''ప్లీజ్... ఇంకోసారి ఆలోచించు...''
''అవసరం లేదు... నేను బాగా ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నాను. మనిద్దరి అభిప్రాయాల్లో ఇంత తేడా ఉన్నప్పుడు ఇక మనం కలిసి ఉండటంలో అర్థం లేదు.''

''ఇదే నిర్ణయమా...?''

''అవును...''

అతనేదో చెప్పబోయి విరమించుకుని దూరంగా నడిచాడు...

అతనికేసే చూస్తూ నుంచుండిపోయిందామె..

''కట్...'' చెప్పాడు శ్రీహర్ష.

చిన్న శబ్దంతో కెమేరా ఆగిపోయింది.

టవల్‌తో మొహం అద్దుకుంటూ రిలాక్స్‌డ్‌గా కూర్చుంటూ, టెన్షన్‌గా శ్రీహర్షకేసి చూసింది పల్లవి...

ఏ ఫీలింగ్ లేకుండా భావరహితంగా ఉందతని మొహం...

''ఎలా చేసాను...?'' అంది చిన్నగా, అంతకు ముందు సీన్‌లో తనతో యాక్ట్ చేసినతనితో...

చిన్నగా నవ్వాడతను.

''నాకైతే మనిద్దరం బానే చేసినట్టనిపించింది.. మనకు ముందు ఈ స్క్రీన్‌టెస్ట్‌లో యాక్ట్ చేసినవాళ్లు కూడా అలాగే అనుకుని ఉంటారు..., కానీ మన గురించి శ్రీహర్షగారు ఏమనుకుంటున్నారనే దానిపైన మన అదృష్టం ఆధారపడి ఉంది...''

ఇంటికొచ్చాక కూడా పల్లవిలో టెన్షన్ తగ్గలేదు.

శ్రీహర్షకి తన నటన నచ్చిందా...?

అసలిదంతా కలో నిజమో అర్థం కావట్లేదు...

రెండు రోజుల క్రితం హఠాత్తుగా జరిగిందది..

మామూలుగా తను యాంకరింగ్ చేసే రెగ్యులర్ ప్రోగ్రామ్ చేసేసి వచ్చేస్తుంటే ప్రోగ్రామ్ డైరెక్టర్ పిలిచాడు...

''పల్లవీ.. నీకీ విషయం తెలిసిందా...?''

''ఏమిటది..?''

''ఆంధ్రా 'టీవీ' కోసం తయారవబోయే ఓ మెగా డెయిలీ సీరియల్‌లో హీరో, హీరోయిన్ల కోసం వెతుకుతున్నారు. ఇంట్రస్ట్ ఉన్నవాళ్లు ఈ ఆదివారం స్టూడియోకి వెళితే స్క్రీన్ టెస్ట్ చేసి సెలెక్ట్ చేస్తారట .. డైరెక్టర్ ఎవరో తెలుసా...?''

''ఎవరు?''


''శ్రీహర్ష...''

ఒక్కసారిగా ఉలిక్కిపడింది... శ్రీహర్ష... తెలుగు టీవీ ఛానెల్స్ చరిత్రలో ఓ విప్లవం అతను ... అంతా తమిళ సీరియల్స్ డబ్బింగ్ చేసి ప్రేక్షకులపైకి వదులుతున్న తరుణంలో ఓ కెరటంలా వచ్చాడు తను ... చిన్న చిన్న వెరైటీ ప్రోగ్రామ్స్ చేస్తూ బుల్లి తెరపై స్థానం సంపాదించుకున్న అతను ఓ చిన్న సీరియల్ చేసాడు మొదట... మధ్య తరగతి జీవితాలని చిత్రిస్తూ, అసభ్యత లేకుండా చిన్న క్రైమ్ ఎలిమెంట్, సెంటిమెంటు కలిపిన ఆ సీరియల్ సూపర్ హిట్టయింది ... అంతే... ఆ తరువాత ఇంక వెనక్కి తిరిగి చూడలేదతను... ఇప్పుడు ఆంధ్రాలో ప్రతీ ఛానెల్‌లోనూ అతనికేదో డెయిలీ సీరియల్ తప్పకుండా ఉంటుంది... అతని సీరియల్స్‌లో నటించిన వాళ్లంతా బిజీ అయిపోయారు... అలాంటి శ్రీహర్ష సీరియల్‌లో నటించే అవకాశం అంటే...

''నువ్ తప్పకుండా స్క్రీన్‌టెస్ట్‌కి అటెండవ్వు... నువ్ సెలెక్టవుతావన్న నమ్మకం నాకుంది...'' చెప్పాడు డైరెక్టర్...

ఫోన్ శబ్దంతో ఈలోకంలోకి వచ్చిన పల్లవి అటు నడిచి ఫోనెత్తి

# హీరోయిన్



గ్రాఫిక్స్: భాస్కర్

-ఇటూరి శ్రీనివాస్

చెప్పింది ..

''హలో...?''

''మిస్ పల్లవీ...?''

''యస్...''

''నేను... శ్రీహర్షని మాట్లాడుతున్నాను...''

చేతిలో రిసీవర్ వదిలేయబోయి ఆఖరిక్షణంలో అందిపట్టు కుంది ...

''మీరోసారి నా గెస్ట్‌హౌస్‌కి రాగలరా...? సీరియల్ విషయం మాట్లాడానికి...''

పరీక్షగా చూసాడు ఆమెకేసి శ్రీహర్ష...

చూడగానే ఆకర్షించే అందం... గుండ్రటి మొహం... అందంగా మెరిసే పలువరస... మెడకింద ఎత్తైన వంపు... తెల్లగా మెరుస్తూ పల్చటి పొట్ట... ఆ కింద విశాలంగా మారిన శరీరం ... అప్రయత్నం

గా అతని చూపులు పైకి మళ్లాయి మళ్లీ... అవి ఎక్కడ ఆగాయో గమనించి ఇబ్బందిగా కదులుతూ పైట సర్దుకుంది పల్లవి.. అది చూసి చిన్నగా నవ్వి చెప్పాడు...

''ఓకే... మిస్ పల్లవీ... నాకేదీ డొంక తిరుగుడుగా మాట్లాడే అలవాటులేదు ... చెప్పదలచుకుంది డైరెక్ట్‌గా చెపుతాను ... స్క్రీన్ టెస్ట్‌లో బాగా చేసారు మీరు...''

అది కలో నిజమో అర్థం కాలేదు పల్లవికి... అంతే... తను... తను సెలెక్టయింది... దిగ్రేట్ శ్రీహర్ష కొత్త సీరియల్‌లో తనే హీరోయిన్... మైగాడ్...

ఆ ఆనందంలో బలవంతాన గొంతు పెగల్చుకుని ఆమెతో అన బోతుంటే ఆపి చెప్పాడు...

## అసత్య 'చంద్రమతి'



సత్య హరిశ్చంద్రుని భార్య చంద్రమతి కదా! (అనుమాన మైతే చరిత్ర పుటల్ని తిర గేయండి) మరి హీరోకి శ్రీ లింగం హీరోయిన్ కాబట్టి 'సత్య చంద్రమతి' అనొచ్చులెండి! తన కెరీర్‌లో ప్రగతి సాధించలేని సోనాలి బింద్రే ఆ విషయాన్ని ఒప్పుకోవడం లేదు. 'అవన్నీ అబద్ధాలే! నేను సినిమా, సినిమాకీ పరిణతి చెందుతు న్నానని అనుకుంటున్నాను. నా కెరీర్‌లో ఏ మాత్రం మార్పు లేకున్నా ఇంత కాలం పరిశ్రమలో ఉండే దాన్నా?' అని ఎదురు ప్రశ్నిస్తోంది. మీరేం జవాబు చెబుతారు సార్.

''మీతో పాటు మిగతావాళ్లందరు కూడా బాగా చేసారు...''

ఓ క్షణం పాటు అతనేమన్నదీ అర్థం కాలేదు ... అర్థమయాక తెల్లబోయి చూసింది.

''అవునా ... మీరంతా బాగా చేసారు... అయితే నేను అవకాశం ఇవ్వగలిగింది ఒక్కరికే. అందుకే ఆలోచించి ఓ నిర్ణయానికొచ్చాను ...''

ఏమిటన్నట్టు చూసింది...

''ఎవరైతే ఈ రాత్రి నాతో గెస్ట్‌హౌస్‌లో గడపటానికి ఇష్టపడతారో వాళ్లకే ఈ అవకాశమివ్వాలని ... మొదట ఈ ఆఫర్ ఇస్తున్నది మీకే...''

నిశ్చేష్టురాలై చూస్తోంది పల్లవి...

''ఇందులో బలవంతమేదీ లేదు... నీకిష్టమయితేనే... ఓకే... ఇది నీకు అంగీకారమైతే సరిగ్గా రాత్రి తొమ్మిదింటికి ఇక్కడికి రా... బై...''

లోపలికి నడుస్తూ డోర్ దగ్గర ఆగి వెనక్కి తిరిగి చెప్పాడు మళ్లీ ...

''రిలాక్స్‌డ్‌గా ఆలోచించు ... రెండు మార్గాలున్నాయి ... మొదటిది ఈ రాత్రి నాతో గడపటం... ఆ తర్వాత నా కొత్త హీరోయిన్ నువ్వే.. రెండోది... మనం ఈ విషయం ఇంతటితో మర్చిపోవటం...''

***

''కమాన్... నువ్ వస్తావని నాకు తెలుసు... వర్జినిటీ కోసం కెరీర్‌ని వదులుకునేంత మూర్ఖురాలివి కాదని తెలుసు...''

నవ్వి తల దించుకుంది...

నెమ్మదిగా దగ్గరకొచ్చి తన చేతుల మధ్య చుట్టేస్తూ.. ఆమె నడుము మీదుగా కిందకి జరిపాడు చెయ్యి... తన వేడి పెదాలతో ఆమె మెడవంపు కింద...

మత్తుగా కళ్లు మూసుకుంది...

తలపక్కకి తిప్పి భుజంపైన చీరని జాకెట్‌తో పట్టి ఉంచిన పిన్‌ని నోటితో లాగేసాడు... తెర తొలిగింది... ఆడదాని శరీరాన్ని వర్ణించే మూడు కొలతలలో, మొదటి కొలత తాలూకు మొదటి ఆచ్ఛాదన తన ఒంటిపై నించి తొలగిపోతున్నట్టు గ్రహించింది..

''లోపలి వస్తువులకి సగంపైగా అందంగా కనిపించేలా ప్యాక్ చేసిన అందమైన గిఫ్ట్‌ప్యాక్‌ని ఏమంటారో తెలుసా... 'లోనెక్ జాకెట్' అంటారు..''

ఆమె మొహం సిగ్గుతో ఎఱ్ఱబడుతుండగా, 'టప్' మన్న శబ్దం తో ...

ఏం జరిగిందో అర్థమై చేతులు అడ్డుపెట్టుకుంది... కిందకి జరిగాడతను...

''పాల సముద్రంలో కూడా సుడిగుండాలుంటాయా ...?'' అంటూ ... చిన్నగా నవ్వుతూ కదిలిందామె కితకితలకి...

''పాల తరగలంటే ఇలాగే ఉంటాయా...?'' అంటూ నడుము ముడతల మధ్య తనే వెళ్లితే...

ఆ తర్వాత చేతులు కిందకి జరుపుతూ..., ''ఇక్కడి కొలత విషయంలో మాత్రం నా అంచనా తప్పింది...'' అన్నాడు.

ఆ తర్వాత అతనింకేం మాట్లాడతాడో అని కంగారుగా కళ్లు తెరిచి ''ఇకచాలు...'' అంటూ అతని పెదాలు మూసేసింది...

ఆ తర్వాత రెండు నిమిషాలకి...

ఇప్పుడు తామిద్దరూ ఒకే యూనిఫామ్‌లో ఉన్నామని గ్రహించి సిగ్గుతో కళ్లు మూసుకుంది మళ్లీ...

దగ్గరగా లాగాడామెని ... వెచ్చగా తగిలిందతని శరీరం ... దూరం జరిగే ప్రయత్నమేదీ చెయ్యలేదామె...

అలాగే నడిపించుకుంటూ మంచం దగ్గరికి నడిచాడు...

ఏదో తెలీని ఉద్వేగం... నరాలు చుట్టేస్తున్న ఫీలింగ్..

తట్టుకోలేని అలజడి...

ఆమెని మంచంపైకి జార్చుతూ పైకి వంగాడు... అప్పుడు కది

లింది పల్లవి.

''...న్... నో...'' అని అరుస్తూ ఒక్క ఉదుటున తోసేసింద తన్ని...

***

ఇంటి ముందు కారాగిన శబ్దం విని బయటికి చూసిన పల్లవి కారు దిగుతున్న అతన్ని ఆశ్చర్యంగా చూస్తుండగానే...

''మే అయ్ కమిన్...?' అంటూ లోపలకొచ్చేసారు శ్రీహర్ష..

'కూర్చోవచ్చా...' అని నిలబడే అడుగుతున్న అతన్ని చూసి తడబడుతూ...

'సారీసర్... కూర్చోండి..' అంది...

'థాంక్యూ...!' అంటూ గాగుల్స్‌తీసి జేబులో పెట్టుకుంటూ కూర్చున్నాడు.

కాసేపు ఎవరూ ఏమీ మాట్లాడలేదు.. మళ్లీ తనే అన్నాడు.

''మీకు నాపైన చాలా కోపం వచ్చి ఉంటుంది బహుశా...?''

అప్పటికి కొంచెం మామూలు మనిషయిన పల్లవి చిన్నగా నవ్వి చెప్పింది...

''లేదు శ్రీహర్షగారూ...! ఈ ఫీల్డ్‌లో ఇవన్నీ మామూలే అని నాకు తెలుసు... మీరేదో దుర్మార్గులని, చెడ్డవాళ్లని నేను అనుకోవట్లేదు... ఈ సంఘటనతో నాకు కొత్తగా తెలిసిందేమంటే ఇన్నాళ్లూ నా గురించి నాకే పూర్తిగా తెలీదని... నాకీ శీలం, వర్జినిటీ లాంటి మాటలపైన పెద్ద నమ్మకం ఉండేది కాదు... నచ్చిన వాళ్లతో సరదాగా ఎంజాయ్ చేయడంలో తప్పేమిటనుకునేదాన్ని మా ఫ్రెండ్స్ అందరిలాగే... పదో తరగతి అమ్మాయి కూడా ఇద్దరు ముగ్గురు బాయ్ ఫ్రెండ్స్‌ని మారుస్తున్న ఈ డేరింగ్ సంస్కృతిలో ఇంకా పాత చింతకాయ భావాలని పట్టుకు ప్రాకులాడటం సిల్లీగా అనుకునే దాన్ని... అందుకే నిజానికి ఏ ఆఫర్‌ని ఒప్పుకోడానికి రెడీ అయాను... కానీ ఎందుకో హఠాత్తుగా నాలో ఏదో తెలీని అశాంతి, అలజడి మొదలయ్యాయి ... ఏదో తప్పు చేస్తున్న ఫీలింగ్... నన్ను నేను మోసం చేసుకుంటున్నట్టుగా...

.... నెమ్మదిగా నాకు అర్థమయింది... పైకి ఎంత సోషల్‌గా, కల్చర్డ్‌గా కనపడే నాలో నాకు తెలీకుండానే సబ్‌కాన్షస్‌లో సోకాల్డ్ పాతచింతకాయ భావాలని నమ్ముతున్నానని... ఓ పది నిముషాల పని కోసం కెరీర్‌ని వదులుకోడానికి సిద్ధపడటం మీకు సిల్లీగా అనిపించవచ్చు ... కానీ బలవంతాన నా మనసు చంపుకుని అందుకు ఒప్పుకున్నా జీవితాంతం ఆ అశాంతిని భరించలేననిపించింది...''

''....''

మళ్లీ తనే మాట్లాడింది..

''అయాం సారీ... మీరు డిసప్పాయింట్ అయ్యారేమో ...?''

అప్పుడు మాట్లాడాడు శ్రీహర్ష...

''పల్లవీ... నిజానికి మీరు 'అందుకు' ఒప్పుకుంటేనే నేను డిసప్పాయింట్ అయేవాడిని...'' అర్థం కానట్టు చూసింది...

''యస్... నిజానికి నేను వెతుకుతున్నది నా సీరియల్‌లో హీరోయిన్ కోసం మాత్రమే కాదు... అంతకు మించిన వేరేదానికోసం కూడా... నా కెరీర్‌లో బాగా ఉన్నతస్థాయిలో ఉన్నానేమో... అనుకున్నది సాధించాను కనుక జీవితంలో కూడా సెటిల్ అవ్వాలని నిర్ణయించుకున్నాను.. ఈ ఫీల్డ్‌లోనే ఉండే అమ్మాయి అయితే ఇక్కడి ఇబ్బందులూ, పరిస్థితులూ అర్థం చేసుకుని సహకరించి, ఇద్దరి కెరీర్‌కి అడ్డంకులు లేకుండా ఉండే వీలుంటుందని నా నమ్మకం. అందుకే ఈ ఫీల్డ్‌లో అమ్మాయినే ఎన్నుకోవాలనుకున్నాను.. నా కొత్త సీరియల్ హీరోయిన్ కోసం చేసే అన్వేషణని అందుకు వేదికగా చేసుకున్నాను.. మిమ్మల్ని చూడగానే నాకు కావలసిన అమ్మాయి దొరికిందనుకున్నాను... అందుకే నిన్న రాత్రి చాలా టెన్షన్ పడ్డాను...''

ఆశ్చర్యంగా చూస్తోంది పల్లవి...

''.... అయితే నా ఆఫర్‌కి ఒప్పుకొని వచ్చిన మీతో ఏదో సంఘర్షణ జరుగుతున్నట్టనిపించింది మిమ్మల్ని చూడగానే.... అందుకే చివరిదాకా లాగాలని నిర్ణయించుకున్నాను... ఒకవేళ ఆఖరి క్షణంలో మీరు అడ్డు చెప్పే ప్రయత్నం చేయకపోతే, నా నాటకాన్ని అంతటితో ముగించి మీకు 'సారీ' చెప్పి నిజం చెప్పేదామనుకున్నాను... చివరికి నాకు కావలసిన పల్లవి నెగ్గింది. మీతో... చివరి క్షణంలో మీరు 'అందుకు' ఒప్పుకోపోవడం వల్ల మీపైన నా నమ్మకం ఇంకా పెరిగింది ... కెరీర్ కన్నా వర్జినిటీ ముఖ్యమని నమ్మే సోకాల్డ్ పాత చింతకాయ భావాలని నమ్మే అమ్మాయే నాకు కావాలి... మీరే నా హీరోయిన్...''

నమ్మలేనట్టు చూసింది పల్లవి...

''ఆఖరి క్షణంలో కూడా మీరు అడ్డు చెప్పకపోయి ఉంటే మీరు కేవలం నా సీరియల్‌లోనే హీరోయిన్ అయ్యేవారు... అయితే ఇప్పుడు నా సీరియల్‌లోనూ, నిజ జీవితంలోనూ మీరే నా హీరోయిన్ ... బహుశా అందుకు మీకు అభ్యంతరం ఉండదనే అనుకుంటున్నాను...'' అంటూ ఇంకేదో చెప్పబోతుంటే...

ఒక్క ఉదుటున అతన్ని అల్లుకుపోయి తన పెదాలతో అతని పెదాలని మూసేసింది పల్లవి...

## నాగబాబు 'కౌరవుడు?'



నేనే కౌరవుడ్ని అంటున్నాడు నాగబాబు. కంగారు పడకండి సార్ 'కౌరవుడు' చిత్రంలో జమిందారు పాత్రలో నటిస్తున్నాడ్లెండి, టైటిల్‌కి తగ్గట్టు. ఇది హీరో పాత్ర కాదు కానీ 'పెర్ఫామెన్స్' చేయదగ్గ పాత్రట. ఇంతకీ కౌరవుడంటే 'దుర్యోధనుడు'. మరి అది నెగటీవ్ పాత్రే కానీ చెడ్డది కాదుట.